నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# జనగామ

బుధవారం 25 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 25, 2023
JANAGAON
పేజీలు : 12
PAGES



ప్రజా ఆశీర్వాద సభాస్థలిని పరిశీలిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చిత్రంలో ఎమ్మెల్యే అరూరి రమేశ్

## అవాంతరాలు జరుగకుండా చర్యలు

8

- ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు చేయండి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ఈనెల 27న రానున్న సీఎం కేసీఆర్
- ఎమ్మెల్యే అరూరి రమేశ్‌తో కలిసి భట్టుపల్లి ఎస్సార్ కాలేజీ మైదానం పరిశీలన
- సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ వివరాలపై ఆరా

- మిన్నంటిన దసరా వేడుకలు
- అట్టహాసంగా సాగిన రామ్‌లీల
- జనగామ పట్టణం బతుకమ్మ కుంటలో 'రావణాసుర' దహనం
- ఆకాశంలో తారాజువ్వల కనువిందు
- అలరించిన కళాకారుల ఆటపాటలు
- వేడుకలకు హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ

2



జనగామలోని బతుకమ్మ కుంట మైదానంలో రావణవధ

# వైభవంగా విజయ దశమి



వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ పల్లా, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దసరా వేడుకలు అంబరాన్నంటాయి. రామ్‌లీల కార్యక్రమాలు సోమ, మంగళ వారాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. పల్లెలు, పట్టణాల్లో రావణాసుర ప్రతిమలను దహనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి. తారాజువ్వల వెలుతురులో మైదానాలన్నీ మిరుమిట్లు గొలిపాయి. లక్షలాది మంది ప్రజలు పాల్గొని వేడుకలను తిలకించారు. విజయదశమి వేడుకల్లో భాగంగా ఆలయాలు, వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన జమ్మిచెట్ల వద్ద పూజలు చేశారు. పాలపిట్ట దర్శనం అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుని..అలయ్‌బలయ్ తీసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో సిబ్బంది ఆయుధ పూజ చేశారు. జనగామలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రైతుబంధు సమితి చైర్మన్ తాటికొండ రాజయ్య పాల్గొని రావణ వధను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతీసంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

*- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 24*

## పశ్చిమ బీజేపీలో అసంతృప్తి గళం

- తొలిజాబితాలో అవకాశం దక్కని ఏనుగుల రాకేశ్‌రెడ్డి
- అధిష్టానంపై తీవ్ర ఆగ్రహంతో ఆయన అనుచరులు
- గెలుపు ప్రాతిపదికన ఇవ్వలేదంటూ మండిపాటు
- ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని యోచన

IVలో



## రూ.3 కోట్ల విలువైన బంగారం పట్టివేత



- కోమల్ల టోల్‌గేట్ వద్ద సీజ్ చేసిన పోలీసులు
- సరైన పత్రాలు లేకపోవడంతో ఐటీ శాఖకు తరలింపు

IV

పట్టుబడిన బంగారాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## దసరా పండుగవేళ విషాదం

- ఈతకు వెళ్లి చెక్‌డ్యామ్ నీటిలో మునిగి ఇద్దరి మృతి
- నడికూడ మండలం నార్లాపూర్‌లో ప్రమాదం
- మృతులిద్దరూ అన్నదమ్ములు
- వరికోల్ గ్రామంలో తీవ్ర విషాదం

IV

## కనులపండువగా తెప్పోత్సవం

- భద్రకాళీ చెరువులో హంసవాహనంపై అమ్మవారి ఊరేగింపు
- వైభవంగా భద్రకాళీ-భద్రేశ్వరుల కల్యాణోత్సవం
- ఆలయంలో దేవీ శరన్నవరాత్రులు సమాప్తం

8లో



భద్రకాళీ చెరువులో హంస వాహనంపై భద్రకాళీ అమ్మవారి ఊరేగింపు